# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

ప్రజావాణి కార్యక్రమం ద్వారా వివిధ సమస్యలతో అర్జీ చేసుకున్న ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ చాంబర్‌లో జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) బి. రాహూల్‌తో కలిసి అర్జాదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.


# ఆదిలాబాద్ వార్త



ఆదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

మంగళవారం 16, మే 2023 8 పేజీలు


## మన ఊరు- మన బడి పనులను త్వరితగతిన... పూర్తి చేయాలి

2 లో..



-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మన ఊరు- మన బడి, మన బస్తీ- మన బడి కార్యక్రమంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) బి.రాహూల్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర రావు, జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్యతో కలిసి ఇంజనీరింగ్ అధికారులు, డి.ఈ.లు., ఏ.ఈ.లు., మండల విద్యాధి కారులతో సమీక్ష నిర్వహించారు.

## క్రీడలతోనే మానసిక ఒత్తిడిని..... అధిగమించవచ్చు

2 లో..





- సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించిన మంత్రి అల్లోల

నిర్మల్ జిల్లాప్రతినిధి,ప్రభాతవార్త

ప్రతీ ఒక్కరూ క్రీడలు ఆడటం వల్లనే మానసిక ఒత్తిడి నుంచి అధిగమించవచ్చని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మే 15 నుంచి నిర్వహించనున్న సీఎం కప్‌లో భాగంగా మండలస్థాయి పోటీలను రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డితో కలిసి నిర్మల్ మండలంలోని వెంగ్వాపేట్ గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ క్రీడలు ఆడటం వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుందని, ఒత్తిడి నుంచి దూరం కావచ్చని , మండల స్థాయి పోటీలు మే 15 నుంచి 17 వరకు మూడు రోజులపాటు నిర్వహించబడుతాయని అన్నారు.

## గ్రామాలలో పర్యటిస్తూ ప్రజలతో సత్సంబంధాలు పెంచుకోవాలి

2లో...

సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా ప్రోత్సహించాలి



-సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా ప్రోత్సహించాలి

- ఉట్నూర్ పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

సోమవారం వార్షిక తనిఖీల్లో భాగంగా ఉట్నూర్ పోలీసు స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి సందర్శించి తనిఖీ చేయడం జరిగింది.

## హత్య కేసులో నలుగురు నిందితుల అరెస్ట్

2 లో..



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న డిసిపి

## యువతలో క్రీడాస్ఫూర్తిని....... పెంపొందించేందుకే సీఎం కప్ క్రీడా పోటీలు

8లో...



... జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూర్, ప్రభాతవార్త

యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించచి మానసికంగా, శారీరంగా వారిని ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు.

# క్రీడలతోనే మానసిక ఒత్తిడిని అధిగమించవచ్చు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

**మొదటిపేజి తరువాయి :** మండలస్థాయి విజేతలకు 15 వేల రూపాయలు బహుమానంగా అందించబడుతుందన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నూతన జిల్లాలు ఏర్పడిన తర్వాత అభివృద్ధి వేగంగా జరుగుతుందని, అందులో భాగంగా ముఖ్యమంత్రి కప్ కూడా పిల్లల మానసిక ఉల్లాసాన్ని, ఆనందాన్ని కలిగిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని, మండల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారు జిల్లాస్థాయిలో ఆడుతారని, జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని పేర్కొన్నారు. మండలస్థాయిలో 75 వేల రూపాయలు బహుమానంగా ఇవ్వబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెంగ్వాపేట్ గ్రామ సర్పంచ్ గంగయ్య, నిర్మల్ మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్, పీఈటీలు, వివిధ ప్రభుత్వ పాఠశాలల ప్రధానో పాధ్యాయులు,



తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు - మన బడి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటిపేజి తరువాయి :** ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌళిక సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మన ఊరు- మన బడి, మన బస్తీ- మన బడి కార్యక్రమం మొదటి విడుతలో భాగంగా జిల్లాలో ఎంపికైనా పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను వచ్చే విద్యా సంవతస్ర ప్రారంభంలోగా పూర్తి చేసే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన ప్రహారీగోడ, వంటశాల, మూత్రశాలలు, శౌచాలయాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, అదనపు తరగతి గదులు,



భోజనశాల, విద్యుత్, త్రాగునీరు ఇతర మరమ్మత్తు పనులను మాసాంతంలోగా పూర్తి చేయాలని తెలిపారు. మండల విద్యాధికారులు, ప్రత్యేక అధికారులు సమన్వయంతో పని చేస్తూ పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు పర్య వేక్షించాలని, పనులు నాణ్యతగా ఉండే విధంగా చూడాలని సూచించారు. పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి, మిగిలి ఉన్న పనులు పూర్తి వివరాలతో నివేదిక రూపొందించి అందించాలని అధికారులను ఆదేశించారు. వచ్చే సమీక్ష సమా వేశంలో పనులు ప్రారంభం కాని పాఠశాలల్లో గ్రౌండింగ్ పనులు చేపట్టి మాసంతంలోగా పూర్తి చేయాలని, అభివృద్ధి పనులకు సంబంధించి పనుల పూర్తి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. పనులు ఆలస్యం జరుగుతున్న పాఠశాలల్లో ఇబ్బందులు తలెత్తినట్లయితే నిర్ణీత ప్రొఫార్మాలో వివరాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల ఇంజనీర్లు, సంబంధిత అధికారలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

కాసిపేట మండలం దుబ్బగూడెం గ్రామానికి చెందిన మంచాల లక్ష్మీ కె.కె.ఓ.సి.పి.లో తన ఇల్లు కోల్పోయానని, ప్యాకేజీ ప్లాటు సంబంధిత లబ్ధి చేకూర్చాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. నస్పూర్ మండలం సింగాపూర్ గ్రామానికి చెందిన అట్కపురం శారద శ్రీరాంపూర్ ఓ.సి.పి.లో తన ఇల్లు, భూమి కోల్పోయానని, ప్రభుత్వం నుంచి రావాలసిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ప్లాటు అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణంలోని కాంట్రాక్ట్ బస్తీకి చెందిన అఖిలపక్ష బెల్లంపల్లి కార్యదర్శి కొలిపాక శ్రీనివాస్ బెల్లంపల్లిలో ఏర్పాటు చేసిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లేందుకు 34వ వార్డు ప్రజలకు రవాణా సౌకర్యం లేదని, 108 అంబులెన్స్ ద్వారా ఉచితంగా తరలించాలని, ఆసుపత్రిలో వైద్య నిపుణులను నియమించాలని, రక్తనిధి కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం నర్వ గ్రామానికి చెందిన రాంటెంకి శ్యామ్ కుమార్ తన తాతల నుండి సంక్రమిస్తున్న భూమి రెవెన్యూ రికార్డులలో ఇతరుల పేరిట నమోదు చేయగా న్యాయస్థానంలో కేసు కొనసాగుతుందని, కోర్టు తీర్పు వచ్చే వరకు ఇట్టి భూమి పై ఎలాంటి లావాదేశిలు జరుగకుండా బ్లాక్ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం ఊరు మందమర్రి, నార్లాపూర్, ఊరు రామకృష్ణాపూర్ గ్రామస్థులు తమ గ్రామాలను కలుపుకోని గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కారించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల జిల్లా అటవీశాఖ మంచిర్యాల డివిజన్‌లో సాంకేతిక సహాయకుడిగా పని చేస్తున్న కె.సంతోష్ కుమార్ తాను 10సం॥లుగా విధులు నిర్వహిస్తున్నాని, తనను అకస్మాత్తుగా విధుల నుండి తొలగించడం వలన ఆర్థికంగా ఎలాంటి ఆధారం లేకపోవడంతో కుటుంబ పోషణ కష్టంగా ఉందని, అర్హత అనుభవాన్ని పరిశీలించి తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ప్రభుత్వం ఎసిసి ప్రాంతంలో 2 గుంటల భూమిని ఇవ్వడం జరిగిందని, ఒక గది నిర్మించుకొని నివసిస్తున్న ఇట్టి ఇంటికి రోడ్డు లేదని, వికలాంగురాలిని అయిన నాకు ఇల్లు నిర్మించుకోవడానికి అవకాశం ఇస్తూ రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం శంకర్‌పల్లి గ్రామానికి చెందిన జుమ్మిడి మల్లమ్మ తన తండ్రి పేరిట ఆకెనపల్లి శివారు నందు భూమి ఉందని, తాను ఒక్కదానిని వారసురాలు అయినందున



ఇట్టి భూమిని మిస్సింగ్ రికార్డు నుంచి తొలగంచి తన పేరిట విరాసత్ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. బెల్లంపల్లి మండలం చాకెనపల్లి గ్రామానికి చెందిన అంకతి నారాయణ, అంకతి లింగయ్య, తమ తాత పేరిట ఉన్న భూమిని తన ఇద్దరు కుమారులకు సమానంగా పంచి ఇవ్వడం జరిగిందని, పెద్ద కొడుకు కుమారులైన తమకు రావాలసిన వాటాను తన చిన్న కుమారుడు దౌర్జన్యంగా ఆక్రమించుకొని పట్టా చేసుకోవడం జరిగిందని, ఈ విషయమై విచారించి తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కారించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ఉపాధ్యాయ పోటీ
# పరీక్ష కొరకు ఉచిత శిక్షణ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ బిసి స్టడీ సర్కిల్ కరీంనగర్ ఆధ్వర్యంలో గురుకుల ఉపాధ్యాయ పోటీ పరీక్ష కొరకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సాయిబాబా ఒక ప్రకటనలో తెలిపారు.ఉచిత శిక్షణ కొరకు అర్హులైన బిసి,ఎస్సీ,ఎస్టీలకు చెందిన జగిత్యాల జిల్లాకు చెందిన యువతి యువకుల నుండి ఆన్‌లైన్ ద్వారా అప్లికేషన్స్ చేసుకోవాలని సూచించారు.ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చివరి తేది 2023 మే 25 రిజిస్ట్రేషన్ కోసం అభ్యర్థులు సంప్రదించవలసిన సంబందిత వెబ్‌సైట్‌నందు ధరఖాస్తు చేసుకోవాలి.కావలసిన ధృవపత్రాలు 1.కుటుంబ వార్షిక ఆదాయం రూ.5 లక్షల లోపు ఉండాలి.2. గురుకులం పరీక్షకు సంబంధించి నియ మాలకు అనుగుణంగా అభ్యర్థుల విద్యా ర్హతలు ఉండాలి.3. ప్రస్తుతం విద్యను అభ్య సిస్తున్న అభ్యర్థులు,ఏదైన ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్నవారు బిసి స్టడీ సర్కిల్‌లో ఉచిత శిక్షణకు అర్హులు కారు.4. గురుకులం ఉచిత శిక్షణ కరీంనగర్ నందు నిర్వహించబడునని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 0878-2268686 లేదా బిసి స్టడీ సర్కిల్ కరీంనగర్ కార్యాలయంలో సంప్రదించవలసిందిగా కోరారు.

## గ్రామాలలో పర్యటిస్తూ ప్రజలతో
# సత్సంబంధాలు పెంచుకోవాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

**మొదటిపేజి తరువాయి :** ఈసందర్భంగా జిల్లా ఎస్పీకి సాయుధ బలగాలతో కూడిన బృందం గౌరవ వందనాలు అందించి, ఉట్నూర్ డీఎస్పీ సీహెచ్ నాగేందర్, సీఐ సైదారావు పుష్పగుచ్ఛం అందించి సాదరంగా ఆహ్వానించారు. తదుపరి పోలీసు స్టేషన్ ఆవరణలో ఒక మొక్కను నాటారు పోలీసు స్టేషన్ పరిస రాలను చుట్టూ తిరిగి పరిశీలించి వివిధ కేసుల్లో జప్తు చేయబడిన వాహనాలను సంబంధించి సిబ్బందికి సూచనలు చేశారు. సిబ్బంది అందరితో ప్రత్యేకంగా మాట్లాడి వారి నిర్వహిస్తున విధులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహిస్తున్న సర్కిల్ కార్యాలయాన్ని, ఉట్నూర్ రెండవ ఎస్సై కార్యాలయాన్ని రనోవేషన్ నిర్వహించి పున ప్రారంభించారు. ఈకార్యక్రమంలో డీఎస్పీ సీహెచ్ నాగేందర్, ఉట్నూర్ సీఐ సైదారావు, ఉట్నూర్ ఎస్సై భరత్ సుమన్, రెండవ ఎస్సై సిబ్బంది పాల్గొన్నారు.



## హత్య కేసులో నలుగురు
# నిందితుల అరెస్ట్
### -డిసిపి సుధీర్ రాంనాథ్ కేకన్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటిపేజి తరువాయి :**మందమర్రి పోలీస్ స్టేషన్‌లో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి తేదీ 12.05.2023రోజు మామిడి గూడెం, కాసిపేట మండలంనకు చెందిన లావుడ్య సాగర్‌ని హత్య చేసిన నిందితుల అరెస్ట్ వివరాలను మంచిర్యాల డిసిపి సుధీర్ కేకన్ బెల్లంపల్లి ఏసీపీ సదయ్య, మందమర్రి సీఐ మహేందర్ రెడ్డితో కలిసి వెల్లడించారు.

**--వివరాల్లోకి వెళితే...**

లావుడ్య సాగర్ హత్య కేసులో దర్యాప్తులో భాగంగా తేదీ 15.04.2023 రోజున మందమర్రిలోని దీపక్ నగర్‌లో నిందితులైన నలుగురు వ్యక్తులను పట్టుకున్నామని తెలిపారు. మృతుడు గతంలో వాటర్ ప్లాంట్ నందు పని చేస్తున్నపుడు మందమర్రిలోని అదే వాడకు చెందిన ఒక అమ్మాయి వెనుక పడుతున్నాడని గతంలో నేరస్తులు మృతుడిని బెదించారని, కానీ సాగర్ మళ్ళీ అమ్మాయి వెనుక తిరుగుతున్నాడని, అమ్మాయిని కలుస్తున్నాడని, వారికి తెలిసింది. ఈ క్రమంలో తేది 12.05.2023 రోజు రాత్రి 10గంటల సమయంలో దీపక్ నగర్‌లో నిందితులు బోగ వెంకటేష్, అల్లంకుంట గణేష్‌కి సాగర్ పల్సర్ బండి అమ్మాయి ఇంటి వద్ద వారి కంటబడింది. వీరిద్దరు వెంటనే ఈ విషయాన్ని బొడ్డు బాలాజి అలియాస్ పూల బాలాజి, ఆల్‌నూనె వెంకటేష్‌కి తెలియచేశారు. వెంటనే వాళ్ళిద్దరు గణేష్ ఇంటి వద్దకు వచ్చి బాలాజి, గణేష్, సాగర్ వెళ్ళే అమ్మాయి ఇంటి ముందుకు వెళ్ల తలుపు కొట్టగా, సాగర్ ఇంటి వెనుక ధైపు నుండి పారిపోతుండగా, వెనక వైపు ఉన్న నూనె వెంకటేష్, బోగ వెంకటేష్ సాగర్‌ను పట్టుకోని, చంపాలనే ఉద్దేశంతో ఊరు బయటకు తీసుకొని వెళ్లి నలుగురు కలిసి కర్రలతో కొట్టి చంపినారు. ఎవరికి అనుమానము రాకుండా, కేసు నుండి తప్పించుకొనుటకు నేరస్తులు మృతుడి పల్సర్ బైక్ పై నుండి పడినాడు అని అబద్ధం చెప్పి మంచిర్యాలలో ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి పారిపోయారు. సోమవారం నేస్తులు ఎక్కడికైనా పారిపోదామని ప్రయత్నిస్తుండగా పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి, మందమర్రి దీపక్ నగర్‌లో వారిని అరెస్టు చేయడం జరిగింది.

**--నిందితుల వివరాలు...**

**ఏ 1) బొడ్డు బాలాజి, తండ్రి వెంకటేశ్వర్లు, వృత్తి: పూల వ్యాపారం**
**ఏ2) నూనె వెంకటేషం తండ్రి రాజయ్య, వృత్తి: ఆటో డ్రైవర్..**
**ఏ3) భోగ వెంకటేష్, తండ్రి: మొండయ్య, వృత్తి ఆటో డ్రైవర్..**
**ఏ 4) అల్లంకుంట గణేష్, తండ్రి: చందు, వృత్తి: ధంసప్ గోదాములో వర్కర్.**



నిందితుల వద్ద నుండి చంపబడ్డ వ్యక్తియొక్క, పల్సర్ మోటార్ సైకిల్, నిందితులు ఉపయోగించిన బోగ వెంకటేష్, మోటార్ సైకిల్, నూనె వెంకటేష్ టాటా ఏస్ ట్రాలీని, 4సెల్ ఫోన్‌లను స్వాధీన పర్చుకున్నారు. ఈ కేసును చేధించడంలో సుధీర్ రాంనాథ్ కేకన్, డిసిసి, పర్యవేక్షణలో, సదయ్య, ఏసిపి ఆధ్వర్యంలో పని చేసిన జి. మహేందర్ రెడ్డి, సిఐ మందమర్రి, పి.చంద్ర కుమార్, ఎసనఐ మందమర్రి, హెడ్ కానిస్టేబుల్ పి. అజయ్ కుమార్, కానిస్టేబుల్ ఎన్.సంపత్, ఎన్.మహేష్, టి.రవి, వి. అనిల్ కుమార్, రాము, సురేందర్, హోంగార్డ్ ఆఫీసర్ రమేష్‌లను డిసిపి అభినందించారు.

## దేశంలో కాంగ్రెస్ పార్టీతోనే సుస్థిర పాలన సాధ్యం

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కంది శ్రీనివాస్‌రెడ్డి**



జైనథ్, ప్రభాతవార్త: భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోని సుస్థిర పాలన సాధ్యమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కంది శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంక గాంధీ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన మొదటిసారిగా మండల కేంద్రమైన జైనథ్‌కు వచ్చారు. ఈసందర్భంగా కంది శ్రీనివాస్‌రెడ్డిని డప్పుల చప్పుల మధ్య పూలమాలలతో శాలువాలతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందించారు. అనంతరం కాంగ్రెస్ శ్రేణులతో భారీ ర్యాలీని నిర్వహించి మండల కేంద్రమైన జైనథ్‌లోని లక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో జైనథ్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు పిడుగు స్వామి యాదవ్, సాత్నాల ప్రాజెక్టు మాజీ చైర్మన్ అల్లూరి అశోక్‌రెడ్డి, జైనథ్ ఎంపీటీసీ కొడిచెర్ల సుదర్శన్, జిల్లా మండల పార్టీ నాయకులు గిమ్మ సంతోష్; అగర్కర్ శంకర్, బద్దం సురేష్‌రెడ్డి, నారకట్ల వెంకన్న యాదవ్, అల్లూరి కల్పప్‌రెడ్డి, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉట్నూర్ డీఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు



ఉట్నూర్, ప్రభాతవార్త: ఉట్నూర్ డీఎస్పీని బీఆర్ఎస్ నాయకులు ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు మాట్లాడారు. ఉట్నూర్ డివిజన్‌లో శాంతిభద్రతలు బాగున్నాయని అందుకు కృషి చేస్తున్న ఉట్నూర్ డీఎస్పీకి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఉట్నూర్ మండలం అర్టీయై అధ్యక్షుడు బాబా శ్యామ్ చెల్లి వివాహానికి రావాలని ఆహ్వాన పత్రిక అందించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ పాల్గొన్నారు.

## గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి త్వరగా చర్యలు చేపట్టాలి

**-ఐటీడీఏ ఏపీఓ కనుక భీంరావు**



ఉట్నూర్, ప్రభాతవార్త: గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఐటీడీఏ ఏపీఓ కనక భీంరావు అన్నారు. సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజన ప్రజలు తమ సమస్యలు పరిష్కరించాలంటూ అర్జీలను సమర్పించారు. ఈకార్యక్రమంలో అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి కొమురం బాలు, ఏపీఓ పీవీటీజీ ఆత్రం భాస్కర్, ఏఓ రాంబాబు, జేడీఎం నాగభూషన్, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్, డీపీఓ ప్రవీణ్, ఐటీడీఏ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హిందూ బిడ్డలందరూ ది కేరళ స్టోరీ మూవీ చూడాలి

**- కేరళ స్టోరీ ఉచిత సినిమా ప్రదర్శన**

**- జిల్లా అధ్యక్షులు పాయల శంకర్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త: ద కేరళ స్టోరీ సినిమాను యువతులు యువకులు విద్యార్థులతో కలిసి బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్, మహిళా మోర్చా నాయకులు తిలకించారు. సినిమా చూసిన అనంతరం జిల్లా అధ్యక్షులు పాయల శంకర్ మాట్లాడుతూ ఈ చిత్రాన్ని మతం కోణంతో కాకుండా ఉగ్రవాద కోణంతో చూడాల్సిన అవసరం ఉందన్నారు. మతోన్మాదులు తీవ్రవాదులు ఏ విధంగా హిందూ మహిళలను హిందూ యువతులను విద్యార్థులను ట్రాప్ చేస్తూ వారిని మోసం చేసి ఉగ్రవాద శిబిరాలకు తరలించడం అనాగరికం, ఈ సినిమా యువతుల్లో ప్రతి ఒక్కరూ చూడాల్సిన అవసరం ఉందన్నారు.



కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు మహిళా మోర్చా నాయకులు ఆకుల ప్రవీణ్, జోగురవి, దినేష్ మటోలియా, రఘుపతి, వేద వ్యాస్, రత్నాకర్‌రెడ్డి, నిఖిల్ మహేందర్, నగేష్‌రెడ్డి, ధోనిజ్యోతి పాల్గొన్నారు.

## విజేతలకు ఘనస్వాగతం పలికిన బేస్‌బాల్ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ కొత్తపల్లి అనిత



కాగజ్‌నగర్ , ప్రభాతవార్త : భూటాన్ దేశంలో భారత దేశ జట్టు తరపున పటిస్ పెక్షన్ చేసి సాఫ్ట్ బేస్‌బాల్ క్రీడలో దేశ స్థాయిలో ప్రతిభ కనబర్చి గోల్డ్ మెడల్ సాధించి విచ్చేసిన రేఖల తనిష్క్, సహస్ర మాల, క్రీడాకారులను కాగజ్‌నగర్ పట్టణంలోని రైల్వేస్టేషన్‌లో బేస్‌బాల్ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ కొత్తపల్లి అనిత ఘన స్వాగతం పలికారు. విజయం సాధించిన క్రీడాకారులకు మిఠాయిలు తినిపించి శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన జిల్లా మన కుమ్రం భీం జిల్లా తుంపల్లి గ్రామానికి చెందిన రేఖల తిరుపతి సునితల కుమారుడు రేఖల తనిష్క్ , జగిత్యాల జిల్లాకు చెందని సహస్ర మాల గోల్డ్ మెడల్ సాధించడం మన రాష్ట్రానికి గర్వకారణమని, తనను ప్రోత్సహించిన తల్లి దండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాఫ్ట్ బేస్‌బాల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం గురువేందర్, శైలజ, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## షీటీం సేవలను సద్వినియోగం చేసుకోవాలి

కాగజ్‌నగర్, ప్రభాతవార్త : కాగజ్‌నగర్ పట్టణంలోని బస్టాండ్‌లో సోమవారం షీటీం సేవలపై అవగాహన కల్పించినట్లు షీటీం ఏఆర్ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుమ్రం భీం జిల్లా ఎస్పి కె. సురేష్‌కుమార్, అడిషనల్ ఎస్పి (అడ్మిన్) అచ్చేశ్వర్‌రావు ఆదేశాల మేరకు షీటీం, ఆధ్వర్యంలో షీటీం సేవల వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. షీటీం పనితీరు. షీటీం సేవలపై మహిళల అక్రమ రవాణా, మహిళల హెల్ప్‌డెస్క్, బాల కార్మికులు,బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, సోషల్ మీడియా వేధింపులు,లింగ సమానత్వం, తదితర వాటి గురించి విద్యార్థులకు వివరించారు. మహిళలు అత్యవసర సమయాల్లో 100కు డయల్ చేయాలని షీటీం నెం. 8712670565 కాల్ చేయాలన్నారు. మహిళల భద్రతకే షీటీం పనిచేస్తుందని షీటీం సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో షీటీం కానిస్టేబుల్‌లు సునిత, రమా పాల్గొన్నారు.




## కొలాం జన జాగృతి సమ్మేళంను జయప్రదం చేయండి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త: ఈనెల 17 నుంచి 19వ తేదీ వరకు నిర్వహించే కొలాం జన జాగృతి సమ్మేళనంను జయప్రదం చేయాలని ఎంపీటీసీ మడావి భీంరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉట్నూర్ మండలంలోని సాలెగూడ గ్రామంలో మూడు రోజుల పాటు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్య, వైద్య, వ్యవసాయంపై అవగాహన కోసం కొలాం జన జాగృతి సమ్మేళనం నిర్వహించడం జరిగిందన్నానరు. ఈసదస్సుకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీలు ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. కొలాం గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టేకం భాస్కర్, ఆత్రం భీమ్రవ్, టేకం మొకసి పాల్గొన్నారు.

## రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ సర్పన్ లింగారెడ్డికి పితృవియోగం



జైనథ్, ప్రభాతవార్త: జైనథ్ మండల రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ మాజీ ఎంపీపీ సర్పన్ లింగారెడ్డి తండ్రి గంగారెడ్డి సోమవారం అనారోగ్యంతో మరణించారు. ఈవిషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జోగురామన్న జైనథ్ గ్రామానికి చేరుకొని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట జైనథ్ మండల ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, జడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకట్‌రెడ్డి, ఆదిలాబాద్ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఆదిలాబాద్ జైనథ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు మెట్టు ప్రహ్లాద్ పాల్గొన్నారు.

## పనికిరాని గ్రీవియన్స్ ఎందుకు

**- బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీకాంత్**



ఆదిలాబాద్, ప్రభాతవార్త: గిరీగామ రైతులు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కోసం రూ. 2లక్షల92వేలు రుసుము చెల్లించి దాదాపుగా రెండు సంవత్సరాలు గడుస్తున్న పలుసార్లు జిల్లా అధికారులకు విన్నవించుకున్న ఫలితం లేకపోవడంతో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీకాంత్ స్పందించి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్‌కి వినతి పత్రం అందించి సమస్య పరిష్కరించాలని కోరారు. అనంతరం పాత్రికేయులతో లక్ష్మీకాంత్ మాట్లాడుతూ పాలన అధికారి నిర్వహించిన గ్రీవియేన్స్‌లో జిల్లా స్థాయి ప్రభుత్వ అధికారులు లేక పోవడం బాధాకరమన్నారు. ఈకార్యక్రమంలో ఆదిలాబాద్ అసెంబ్లీ అధ్యక్షురాలు మెస్రం మీన, మావల మండల కన్వీనర్ సంతోష్, రైతులు పర్ధాన్. సాయికిరణ్ పాల్గొన్నారు.

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# ప్రజావాణి ద్వారా ప్రజ సమస్యల పరిష్కారానికి కృషి

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో , ప్రభాతవార్త :**
ప్రజావాణి కారనక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారుల సమన్వయంతో కృషిచేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో గల కలెక్టరేట్ ఛాంబర్‌లో ఆర్డీవో రాజేశ్వర్‌తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. జిల్లాలోని తుండెగ గ్రామానికి చెందిన ఏల్పుల నాగయ్య, ఏల్పుల గంగయ్య, ఏల్పుల పోచయ్య, వేల్పుల హనుమంతులు తమ దరఖాస్తులను వారి తండ్రి గతంలో తుంగెడ శివారులో భూమి కొనుగోలు చేసినప్పటి నుండి తరతరాలుగా కాస్తు చేసుకుంటూ జీవిస్తున్నామని, ప్రస్తుతం అమ్మకందారులు భూమి మాది అంటూ కొలతలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, ఈ విషయమై న్యాయం చేయాలని కోరుతూ, కాగజ్‌నగర్ మండలం గన్నారం గ్రామానికి చెందిన బడికిల దుర్గయ్య వృద్ధుడిని అయిన తనకు గల భూమిలో చెట్లు పెంచి జీవిస్తున్నానని, కొందరు నన్ను భయాభ్రాంతులకు గురిచేసి దౌర్జన్యంగా నా భూమిని ఆక్రమించుకొని నా ఇంటిని కూలగొట్టారని ఈ విషయమైన న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన జాడి రమాదేవి, రామ్‌టెంకి నిర్మల తాము కూలీ పని



చేసుకుంటూ జీవిస్తున్నామని, తమకు ఇంటి స్థలం ఉందని, ఇల్లు నిర్మించుకునేందుకుఆర్థిక సహాయం చేయాలని కోరుతూ వేరు వేరుగా దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతీ దరఖాస్తును క్షుణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కారం దిశగా కృషి చేయడం జరుగుతుందని

# సీఎం కప్ క్రీడలను ప్రారంభించిన ఎంపీపీ ముండే విమలాబాయి



**వాంకిడి , ప్రభాతవార్త :**
వాంకిడి మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో రాష్ట్ర ప్రభుత్వం వేసవి కాలంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ క్రీడలను సోమవారం ఎంపీపీ ముండే విమలబాయి, జడ్పీటిసి డాక్టర్ అజయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తూ మనలోని క్రీడా నైపుణ్యం వెలికి తీసేందుకు మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలను సోమవారం మండల కేంద్రంలో ప్రారంభించుకోడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రతీ ఒక్క క్రీడాకారుడు తమలోని క్రీడా నైపుణ్యంతో జిల్లా, రాష్ట్ర స్థాయిలో విజయం సాధించి మండలానికి, జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తేవాలని అన్నారు. ఎండలు విపరీతంగా ఉన్నాయి కావున సరైన సౌకర్యాలు కల్పించాలని నిర్వాహకులకు, అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రహిముద్దీన్, సీఐ శ్రీనివాస్, ఎస్ఐ సాగర్, స్థానిక సర్పంచ్ బండే తుకారాం ఇంచార్జి ఎంపీడీఓ శివకుమార్, ఎంఈఓ మనుకుమార్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, పీఈటీలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ఎదుట కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన



**ఆసిఫాబాద్ రూరల్ , ప్రభాతవార్త :**
అకాల వర్షాలతో జిల్లాలో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ దుర్గం కళావతి మాట్లాడుతూ గత ఏడాది వార్షకాలంలో అధిక వర్షాలతో పంట నష్టపోయిన రైతాంగానికి నేటి వరకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించలేదన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో జిల్లాలో పంటలు దెబ్బతిన్నా వ్యవసాయ శాఖ అధికారులు పర్యవేక్షించలేదని ఆరోపించారు. వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని, తేమ పేరిట క్వింటాలుకు ఐదు నుండి పది కిలోల వరకు కోత విధిస్తున్నారని ఆరోపించారు. అనంతరం అకాల వర్షాలతో జిల్లాలో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని కలెక్టర్ హేమంత్ బోర్కడేకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సరస్వతి, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, నాయకులు లచ్చన్న, పెంటయ్య, హనుమంతు, మహేష్, పోచన్న, తదితరులు పాల్గొన్నారు.

# తునికాకు సేకరణ ప్రారంభం



**చింతలమానేపల్లి , ప్రభాతవార్త :**
మండలంలోని కర్జెవెల్లి రేంజ్ పరిధిలో దిందా, కేతిని, చిత్తామ, కర్జవెల్లి గ్రామంలో తునికాకు సేకరణ సోమవారం ప్రారంభం అయింది. వేసవి పంటగా భావించే తునికాకు సేకరణ కార్యక్రమం ఉదయం తెల్లవారు జామునే అడవి బాట పట్టి తునికాకు సేకరించి కట్టలు కట్టి సమీపంలో గల కల్లాల వద్ద విక్రయిస్తారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు తునికాకు సేకరణ పనిలో బిజీగా గడుపుతున్నారు.

# ప్రారంభమైన ఇంటర్ అడ్మిషన్లు

**ఆసిఫాబాద్ రూరల్ , ప్రభాతవార్త :**
కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఇంటర్మీడియెట్ అడ్మీషన్లు ప్రారంభమైనట్లు జిల్లా మాధ్యమిక విద్యాధికారి శ్రీధర్ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు 15వ తేదీ నుండి అడ్మీషన్లు చేపట్టడానికి అన్ని కళాశాలలకు అనుమతించారని, సోమవారం పలు కళాశాలల్లో అడ్మీషన్లు ప్రక్రియ ప్రారంభించినట్లు తెలిపారు. రెగ్యూలర్ ఇంటర్మీయేట్ అడ్మీషన్లుకు గాను పదవ తరగతి మెమో, పాఠశాల టిసి, ఆధార్ కార్డు, సెల్ నంబర్ తప్పనిసరని, అన్ని కళాశాలల్లో అడ్మీషన్ల నమోదు చేసుకోవచ్చని అన్నారు. ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా కొన్ని కళాశాలల్లో అధ్యాపకులు విద్యార్థుల ఇంటి వద్దకే వెళ్లి కళాశాల గూర్చి తెలియజేస్తూ దరఖాస్తు పూర్తి చేశారని అన్నారు. మొదట ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు పూర్తి చేసుకొని ఉంచుకోవాలని, ఆన్‌లైన్ ప్రారంభం కాగానే అన్నింటిని నమోదు చేయాలని అన్నారు. అన్ని కళాశాలలు తమకు బోర్డు నిర్ధేశించిన పరిమితికి లోబడి అడ్మీషన్లు నిర్వహించాలని సూచించారు.

# వరిధాన్యం కొనుగోలు కేంద్రంను పరిశీలించిన ఏఈఓ



**దహెగాం ,ప్రభాతవార్త :**
దహెగాం మండలంలోని గిరవెల్లి గ్రామంలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రంను సోమవారం ఏఈఓ సుస్మీత పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఈఓ మాట్లాడుతూ వరి పంటలో 17శాతం తేమ ఉండే విధంగా ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలని రైతులకు సూచించారు. అనంతరం రైతులు ఆరబోసిన వరిధాన్యంలో తేమ శాతంను పరిశీలించారు. వరి ధాన్యంలో ఎంతేంత తేమ, తాలు, రాళ్లు, రంగుమారిన ధాన్యం,చెడిపోయిన ధాన్యం ఎంత శాతం ఉందో పరిశీలించారు. రైతులందరూ తగు జాగ్రత్తలు పాటిస్తూ ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి మహిళ మృతి

**చింతలమానేపల్లి , ప్రభాతవార్త :**
మండలంలోని డబ్బా బారేగూడ గ్రామానికి చెందిన గుర్లే చిన్నూబాయి (50) మద్యం మత్తులో పురుగుల మందుత తాగి సోమవారం మృతిచెందినట్లు ఎస్ఐ గుంపుల విజయ్‌కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం చిన్నూబాయి గత కొంత కాలంగా మద్యానికి బానిసయ్యిందని, ఈ క్రమంలో మద్యం మద్దులో ఇంట్లో ఉన్న పురుగుల మందు సేవించడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లింది. కుటుంబ సభ్యులు గమనించి చికిత్స నిమిత్తం హాస్పిటల్ తీసుకువెళ్తున్న క్రమంలో మార్గ మధ్యంలో మృతిచెందినట్లు తెలిపారు. మృతురాలి కుమారుడు పురుషోత్తం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



# సిఎం కప్ -2023 క్రీడలు ప్రారంభం

### -సరదగా ఖోఖో ఆడిన ఎంపీపీ, జెడ్పీటీసి, ఎంపిపి

**హాజీపూర్, ప్రభాతవార్త**

హాజీపూర్ మండలంలో సీఎం టోర్నమెంట్ పోటీలను ఎంపీపీ మంపల్లి స్వర్ణలత శ్రీనివాస్ ప్రారంభించారు. సోమవారం హాజీపూర్ మండలంలోని వద్దనపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని రాంపూర్ శిశుమందిర్ పాఠశాల క్రీడా మైదానంలో ఎంపీపీ మందపల్లి స్వర్ణలత-శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీఎం కేసిఆర్ కప్ 2023 క్రీడలను స్థానిక నాయకులతో కలిసి ఎంపీపీ, ఎంపీడీవో మహ్మద్ అబ్దుల్హై ప్రారంభించారు. అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులు విద్యార్థులతో కలిసి ఉత్సాహంగా వాలీ బాల్, కబడ్డీ ఆటలను ఆడి సరదగా గడిపారు. వాలీబాల్, కబడ్డి ఇతర క్రీడలను నిర్వహించగా క్రీడలను ప్రజాప్రతినిధులు ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మందపల్లి స్వర్ణలత-శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించి వారిలో దాగి ఉన్న క్రీడలను వెలికి తీసేందుకు సిఎం కప్-2023 పోటీలు అని అన్నారు. క్రీడల ద్వారా జాతీయ స్థాయి గుర్తింపు లభి స్తుందని క్రీడలతో మానసిక ఉల్లాసం మేధా శక్తి పెంపొం దుతుందని క్రీడల ద్వారా ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని చదువుతో రాణిస్తూ క్రీడలలో విద్యార్థులు పాల్గొనాలని అన్నారు. యువకులు క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని శరీర దృఢత్వాన్ని పొందుతారని చెడు అలవాట్ల నుండి క్రీడ దూరం చేస్తాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సీఎం కప్ పోటీలు మూడు రోజుల పాటు సందగ వాతావరణంలో జరగనున్నాయన్నారు. చిన్న పిల్లల నుండి పెద్దవాళ్ళ వరకు అందరు సంతోషంగా పాల్గొంటున్నారన్నారు. క్రీడాకారులు వారి క్రీడల్లో పట్టుదలతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పున్నూరి శిల్పా-శ్రీనివాస్ రావు, వైస్ ఎంపీపీ బేతు రమాదేవి, ఎంపివో



శ్రీనివాస్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు దొమ్మటి బాపు, యూత్ ఉపాధ్యక్షులు అలిశెట్టి కోరి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మల్రాజ్ రామారావు, ఎంపీటీసీ జాడి వెంకటేష్, పంచాయతీ కార్యదర్శులు హారిక, రూపదేవి, స్వరూప, సరిత, మల్లేష్, వెంకటస్వామి, సాయిరాం, ఉదయ్ కుమార్, రఘు, గణేష్, రాజేష్, శ్రీనివాస్ నాయకులు బేర పోచయ్య, పోతు గురువయ్య, ముక్కెర తిరుపతి, సోగాల కిష్టయ్య, జూపాక ధర్మయ్య, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కేసిఆర్ కప్

### -ఎంపిపి గడ్డం శ్రీనివాస్

**దండేపల్లి, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్రంలో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ కప్ పేరుతో క్రీడలను నిర్వహిస్తుందని దండేపల్లి ఎంపిపి గడ్డం శ్రీనివాస్ పేర్కొన్నారు. యువకులు విద్యతో పాటు క్రీడల పై ఆసక్తి చూపి ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. మండల స్థాయిలో సోమవారం ద్వారక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కబడ్డి మండల స్థాయి పోటీల్లో విజయం సాధించిన చింతపల్లి కబడ్డి జట్టును ఆయన అభినందించారు. జిల్లా స్థాయిలో నిర్వహించే కబడ్డి పోటీలో విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భారత జాగృతి మంచిర్యాల నియోజకవర్గ అధ్యక్షులు మంచు చందు, నాయకులు వెలగందుల సంతోష్ ఉన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**ముధోల్, ప్రభాతవార్త :**



ముధోల్ మండల కేంద్రంతో పాటు మండలంలోని విఠోలి గ్రామం లో సోమవారం పీఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పా టుచేసిన వరి కొనుగోలు కేంద్రాలను పీఏసిఎస్ చైర్మెన్ వెంకటేష్ గౌడ్, ఎంపిపి ఆయేషా అఫ్రోజ్ఖాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన వరిధాన్యాన్ని విక్రయించడానికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు వెల్లడించారు. రైతులు సైతం దళారుల బారినపడకుండా కొనుగోలు కేంద్రాల్లోనే వరిధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అఫ్రోజ్ఖాన్, మాజీ పీఏసిఎస్ చైర్మెన్ సురేందర్రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఖాలీద్, సర్పంచ్లు రాజేందర్, రాంరెడ్డి, సత్యయ్య గౌడ్, నాయకులు కిష్టయ్య, మురళీ, ఉప సర్పంచ్ సంజీవ్, పీఏసిఎస్ సీఈవో సాయరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్లు, రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో తీసుకోవసిన జాగ్రత్తలపై ముందస్తు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన డైరెక్టర్లు

**మందమర్రి, ప్రభాతవార్త**



రాబోయే వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ముందుస్తుగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సింగరేణి డైరెక్టర్లు ఇందులో భాగంగా ఉత్పత్తి, ఉత్పాదకత ఓపెన్ కాస్ట్లో మట్టి తొలగింపు వర్షాకాలంలో తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. ఈ సంవత్సరం నిర్దేశించుకున్న 75 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తికి ప్రణాళికతో ముందుకు సాగాలని పెరుగుతున్న బొగ్గు వినియోగానికి అనుగుణంగా వినియోగదారులకి తొందరగా రవాణా చేసేందుకు కృషి చేయాలని రానున్న కాలంలో గనుల వారీగా బొగ్గు ఉత్పత్తిని పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియా మేనేజర్ జి.మోహన్ రెడ్డి, ఎస్ఓటు జియం రాజేశ్వర్ రెడ్డి, ఆర్కే.ఓ.సి ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరావు, కెకె గ్రూప్ ఏజెంట్ రాందాస్, డివైజియం. ఐ.ఈ.డి రాజన్న, డివైజియం సివిల్ శ్రీనివాసులు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ బాధితుడికి అందజేత

**ముధోల్, ప్రభాతవార్త :**



భైంసా పట్టణానికి చెందిన ఉపాధ్యాయుడు అంకం నగేష్ ఈనెల 5వ తేదిన భైంసా నుంచి తానూర్ వెళ్లేటప్పుడు తన మొబైల్ పోయిందని, తానూర్ పోలీసుశాఖ నూతనంగా ప్రవేశపెట్టిన సిఈఐఆర్ సిస్టమ్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్ను పోలీసులు కనుగొన్నారు. దీంతో ఎస్సై విక్రమ్ పోగొట్టుకున్న మొబైల్ను బాధితుడికి సోమవారం పోలీస్స్టేషన్లో అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా మొబైల్స్ పోగొట్టుకుంటే వెంటనే సియర్ పోర్టల్ ఓపెన్చేసి మొబైల్ నంబర్, వివరాలు పొందుపర్చాలని చెప్పారు. ఈ సందర్భంగా బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

మంచిర్యాల వార్త

## మండలా స్థాయి సిఎం కప్ క్రీడలు ప్రారంభించిన ఎంపీపీ

**వేమనపల్లి, ప్రభాతవార్త**



వేమనపల్లి మండల కేంద్రమైన గ్రామంలో ఎమ్మెల్యే దుర్గయ్య ఆదేశాల మేరకు మండలా స్థాయి సిఎం కప్ క్రీడల ప్రారంభోత్సవాన్ని, ఎంపీపీ సభ్యురాలు స్వర్ణలత ప్రారంభించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీపీ ప్రసంగించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని సిఎం కప్ 2023 మండల స్థాయి ఫుట్ బాల్, కబడ్డి, కోకో, వాలీబాల్ ఆటల పోటీలను యువతి యువకులు విజయవంతం చేయాలని కోరారు. తేదీ 15.05.2023 నుండి 17.05.2023 తేది వరకు 9.గంటల నుండి నిర్వహించబడుతుందని మండల స్థాయి సెలక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని అన్నారు. సిఎం కప్ మండల స్థాయి ఆటల పోటీలో మండలంలోని యువతీ యువకులు పాల్గొని మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికి వెళ్లి జిల్లా స్థాయిలో గెలుపొంది వేమనపల్లి మండలానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీవో లక్ష్మయ్య, ఎంపీవో శ్రీపతి బాపు, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నీల్వాయి సుబ్బారావు, మండల విద్యాధికారి పోటు తిరుపతి రెడ్డి, ఏపీఎమ్ ఉమారాణి, మండల వాయిస్ ఎంపీపీ ఆత్రం గణపతి, దాగం బాపు, ఎంపీటీసీలు సర్పంచులు, వార్డు సభ్యులు కె.మధుకర్, కె.బాపు, శ్రీనివాస్, వ్యాయమ ఉపాధ్యాయులు, మండల సమస్త పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, మండలంలోని వివిధ గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు.

## మండల స్థాయి సీఎం కప్ ఆటల పోటీలు ప్రారంభం

**చింతలమానేపల్లి , ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో మండల స్థాయి సీఎం కప్ ఆటల పోటీలను ఎంపీపీ డుబ్బుల నానయ్య సోమవారం ప్రారంభించారు. మండల స్థాయి ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను జిల్లా స్థాయికి ఎంపిక చేస్తామని, వాలీబాల్ జట్లు 9 పాల్గొంటుండగా జడ్పీ పాఠశాల చింతలమానేపల్లిలో కబడ్డీ, ఖోఖో పోటీలను ఏహెచ్ఎస్ బాబాపూర్లో నిర్వహిస్తామని ఎంపీడీఓ మహేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మస్సూర్ అలీ, ఎస్ఐ గంపుల విజయ్కుమార్, స్థానిక నాయకులు, సర్పంచ్లు, ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

**ముధోల్, ప్రభాతవార్త :**

ముధోల్ మండల ంలోని పలువురు లబ్దిదా రులకు మం జూరైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులనఉ పంపిణీ చేస్తున్నట్లు ముధోల్ తహ సిల్దార్ తుకారాం తెలిపారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్ర మానికి ముధోల్ నియోజ కవర్గ ఎమ్మెల్యే జి.విఠల్రెడ్డి వస్తున్నట్లు ఆయన తెలిపారు. లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులు అందజేస్తారని తెలిపారు. లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్లు, అధికారులు, తహసిల్దార్లు కార్యాలయంలో సకాలంలో హాజరుకావాలని కోరారు.

## సరస్వతీ అమ్మవారిని దర్శించుకున్న నాందేడ్ ఎంపి

**ముధోల్, ప్రభాతవార్త :**

బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని నాందేడ్ ఎంపి(మహారాష్ట్ర) ప్రతాప్ పాటిల్ సోమవారం రోజు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయంలో పూజలు నిర్వహించి అమ్మవారి శేష వస్త్రాన్ని అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## సాయి మందిరానికి రూ. 25 వేలు విరాళం

*నడిగూడెం, మే 15 ప్రభాతవార్త*



స్థానిక శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో భోజనశాల నిర్మాణానికి గాను దాత ముందుకు వచ్చి సోమవారం విరాళం ప్రకటించారు. నడిగూడెంకు చెందిన కొండా వెంకటసత్యనారాయణ గుప్తా – పద్మావతి దంపతులు రూ. 25 వేలు విరాళంగా అందజేసినట్లు ట్రస్టు అధ్యక్షులు మండవ వెంకటేశ్వరరావు. ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణయ్య, గౌరవ సలహాదారులు పసుపులేటి భిక్షం తెలిపారు. ఈ సందర్భంగా దాతను అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో ఒకరు

*మునగాల, మే 15 ప్రభాతవార్త*



అగ్ని ప్రమాదంలో ఇకరు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని నేలమర్రి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన శ్యామకూరి సూర్యం(55) వరి కొయ్యలకు నిప్పంటించే క్రమంలో తిరిగి ఆయన మంట పెట్టిన దిశగా గాలి వీచడంతో ఒక్కసారిగా మంటలు వ్యాపించి అగ్నికి ఆహుతై మృతి చెందారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.

## సీఎం కప్ క్రీడలను ప్రారంభించిన ఎంపిపి

*మునగాల, మే 15 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం ప్రతిష్టాత ్మకంగా చేపట్టిన మండల స్థాయి సీఎం కప్ క్రీడలను సోమవారం ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం, స్నేహభావం, ఐకమత్యం పెంపొందుతాయన్నారు. క్రీడాకారులు క్రీడల్లో రాణించి జిల్లా స్థాయికి ఎదగాలన్నారు. అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసీల్దార్ జవహర్ నాయక్, ప్రధానోపాధ్యాయులు డి. సీతారామరాజు, పిఇటిలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

*కనగల్, మే 15 ప్రభాతవార్త*



మండల కే ంద్రానికి చెందిన కురెంద ప్రదీప్(31) మద్యానికి బానిసై ఆదివారం రాత్రి ఇంట్లోకి ఉరి వేసుకుని మృతి చెందినట్లు ఎస్ఐ నగేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మృతుడు ప్రదీప్ భార్య కాపురానికి రాకపోవడంతో తల్లి వద్ద ఉంటున్నాడు. గత ఐదు సంవత్స రాలుగా మద్యానికి బానిస అయిన ప్రదీప్ గతంలో రెండుసార్లు ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడన్నారు. ఈ క్రమంలో మరోమారు ఆదివారం రాత్రి మద్యం సేవించి ఇంటికి వచ్చి అందరూ పడుకున్న తరువాత ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆయన తెలిపారు. మృతుని తల్లి జ్యోతి ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## క్రీడలతోనే మానసిక ప్రశాంతత

**- ఎంపిపిఇ అట్ల మహిపాల్‌రెడ్డి**

*సారంగాపూర్, ప్రభాతవార్త :*



క్రీడలతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎంపిపి అట్ల మహిపాల్‌రెడ్డి అన్నారు. సారంగాపూర్ మండల కేంద్రంలో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు. ముందుగా సరస్వతీ చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేశారు. యువత చదువుతోపాటు క్రీడలలో కూడా నైపుణ్యం పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సంతోష్‌రెడ్డి, ఎంపిడివో సరోజిని, ఎంఈవో మధుసూదన్, స్థానిక సర్పంచ్ సుజాత నర్సా రెడ్డి, అడెల్లి పోచమ్మ దేవస్థానం చైర్మెన్ ఐటి చందు, బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ మాధవరావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు రవీంధర్‌రెడ్డి, రమణ యాదవ్, లక్ష్మయ్య, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ రాజ్ మహ్మద్, కో ఆప్షన్ మెంబర్ ఇస్మాయిల్, ఉప సర్పంచ్ దేవిముత్యం, మాణిక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ఎసీఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

*నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :*

నిర్మల్ మండలంలోని రత్నాపూర్ కాండ్లి గ్రామంలో ఎఫ్ఎసీఎస్ ఆధ్వర్యంలో సోమవారం రోజు వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ లావణ్య శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ రైతులు ఈ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.



దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని విక్రయించుకుని మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఉమారెడ్డి, ఎఫ్ఎస్‌సీఎస్ డైరెక్టర్ కమ్మరపల్లి నర్సయ్య, ఉప సర్పంచ్ గడ్డం హరీష్, రైతులు గడ్డం మహేష్, గొల్ల చిన్నయ్య, జి.సురేంధర్, శ్రీనివాస్, మైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర పథకాలను రాష్ట్రంలో అమలు చేయక రైతులకు తీవ్ర నష్టం

**- మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్రంలో ప్రవేశపెట్టిన కూడా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడంతో రైతుల పంటలు దెబ్బతిని పథకాలకు అనర్హులుగా మారి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత మహేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం రోజు సారంగాపూర్ మండలంలోని జామ్ గ్రామంలో గల రాజరపు భోజన్నకు చెందిన 4 ఎకరాల భూమిలో మక్కపంట కాలిపోవడంతో మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మహేశ్వర్‌రెడ్డి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా మహేశ్వర్‌రెడ్డి బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే వేలాది మంది రైతులు రాష్ట్రంలో పంట భీమా అమలు కాక రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులతో మాట్లాడి నష్టపరిహారం అందేలా చూడాలని కోరారు. రైతులను మహేశ్వర్‌రెడ్డి ఓదారుస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందేలా పోరాడుతామన్నారు. ఆయన వెంట బీజేపీ నాయకులు ముత్యంరెడ్డి, రైతులు ఉన్నారు.

# నిర్మల్ వార్త

## టేకు చెట్ల నరికివేత

**- ఐదుగురి రిమాండ్, పరారీలో నలుగురు**

*పెంబి, ప్రభాతవార్త :*



ఇటీవల పెంబి మండలంలోని తాటిగూడ అడవిలో 22 టేకు చెట్లను నరికిన ఘటన వెలుగులోకి రాగ పెంచి రేంజ్ అధికారులు నింధితులకు సహకరించిన బేస్ క్యాంపు సిబ్బందితో సహా మొత్తం 9 మందిపై కేసు నమోదుచేసినట్లు ఎఫ్ఆర్ఓ రామకృష్ణ తెలిపారు. ఐదుగురు నింధితులను కోర్టులో హాజరుపర్చగా నింధితులకు కోర్టు 14 రోజులు రిమాండ్ విధించినట్లు తెలిపారు. ఇరవై రోజులుగా రహస్యంగా 22 టేకు చెట్లను నరికినట్లు వాటి విలువ సుమారు మూడు లక్షల యాభై వేలు ఉంటుందని అన్నారు. షేక్ అక్తర్, షేక్ ఖలీల్, అశోక్, పరుశురాం అను నింధితులు పరారీలో ఉన్నట్లు తెలిపారు.

## సీఎం కప్ పోటీలను ప్రారంభించిన జడ్పి సిఈఓ

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



సోన్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు నేటి నుంచి మూడు రోజుల పాటు నిర్వహించబడే సీఎం కప్ క్రీడా పోటీలను జడ్పి సీఈవో సుధీర్ కుమార్, ఎంపిపి బర్ల మానస హరీష్‌రెడ్డితో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తోందని, ఆటల ద్వారా క్రమశిక్షణ ఆత్మవిశ్వాసం పెరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ హిమబిందు, ఎంపివో ఖలీల్ అహ్మద్, సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నవీన్ కుమార్, సబ్ ఇన్స్‌పెక్టర్ సంతోషం రవీంధర్, వివిధ గ్రామాల కార్యదర్శులు, పాఠశాలల ఆటల నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఇరుముడి ఎత్తుకున్న రామబంటు హనుమాన్ మాలధారులు

*కోదాడ టౌన్, మే 15 ప్రభాతవార్త*

హనుమాన్ మాల ధరించిన స్వాములు 41 రోజుల దీక్ష కావడంతో సోమవారం బాలాజినగర్‌లో గల అభయాంజనేయస్వామి దేవాలయంలో స్వాములు ఇరుముడి ఎత్తుకుని కొండగట్టు ఆంజనేయస్వామికి సమర్పిం చేందుకు బయలుదేరారు. స్వాములు 41 రోజులు ఎంతో భక్తిశ్రద్ధలతో, నిష్టతో, ఉపవాసాలతో కోరుకున్న కోరికలు నెరవేర్చే ఆంజనేయస్వామి మాల ధరించడం మాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. అదే విధంగా పదవ తరగతిలో ఉత్తీర్ణురాలైన చిన్నారి కంచుకొమ్ముల స్రవంతి ఆంజనేయస్వామి వారికి పట్టు వస్త్రాలు, ఇరుముడి స్వాముల ద్వారా సమర్పించారాఉ. ఈ కార్యక్రమంలో గురుస్వామి నరసింహ, నేలచర్ల అజయ్‌కుమార్, నాగరాజు, జానకి రామారావు, బాల్‌రెడ్డి, భాస్కర్, తారక శ్రీరామ్, గుంజ వీరన్న, కంచుకొమ్ముల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాభివృద్ధికి కృషి

*కోదాడ రూరల్, మే 15 ప్రభాతవార్త*

గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్స హించడంతో పాటు వారిలోని నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ సీఎం కప్ 2023 కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం, క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సీఎం కప్ - 2023 మండల స్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. సీఎం కప్ క్రీడల్లో భాగంగా ముందుగా మండల స్థాయిలో మూడు రోజుల పాటు అథ్లెటిక్స్, ఫుట్‌బాల్,



కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ తదితర అంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో గెలుపొందిన జట్లను జిల్లా పోటీలకు ఎంపిక చేస్తారు. అక్కడ ప్రతిభ చూపితే రాష్ట్ర స్థాయిలో అవకాశం కల్పిస్తారని వెల్లడించారు. గ్రామీణ క్రీడాకారులకు వారి ప్రతిభను ప్రదర్శించేందుకు సీఎం కప్ చక్కటి వేదిక అవుతుందన్నారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్ర స్థాయిలో సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చింత కవిత రాధారెడ్డి, మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్యబాబు, నాయకులు వెంపటి మధుసూదన్, కౌన్సిలర్లు ఖదీర్‌భాష, వంటిపులి రమా శ్రీనివాస్, మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, ఎంపీడీవో విజయశ్రీ, ఎంఈవో సలీం షరీఫ్, సర్పంచ్ సురేష్, మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, క్రీడాకారులు తదితరులు

## సాయి మందిరానికి రూ. 25 వేలు విరాళం

*నడిగూడెం, మే 15 ప్రభాతవార్త*



స్థానిక శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో భోజనశాల నిర్మాణానికి గాను దాత ముందుకు వచ్చి సోమవారం విరాళం ప్రకటించారు. నడిగూడెంకు చెందిన కొండా వెంకటసత్యనారాయణ గుప్తా - పద్మావతి దంపతులు రూ. 25 వేలు విరాళంగా అందజేసినట్లు ట్రస్టు అధ్యక్షులు మండవ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణయ్య, గౌరవ సలహాదారులు పసుపులేటి భిక్షం తెలిపారు. ఈ సందర్భంగా దాతను అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## క్రీడాభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వం

*నడిగూడెం, మే 15 ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కృషి చేస్తుందని, క్రీడాకారులను ప్రోత్స హిస్తుందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం నడిగూడెంలో మండల స్థాయి సీఎం కప్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో నైపుణ్యాలను వెలికితీసేందుకే ఈ కప్ నిర్వహిస్తుందన్నారు. క్రీడాకారులు ప్రతిభను చాటుకుని జిల్లా, రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామాల్లో నైపుణ్యం కలిగిన క్రీడా కారులు ఉన్నందున వారిని ప్రోత్స హించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్, పిఏసిఎస్ చైర్మన్ పుట్టా రమేష్, ఎంపీడీవో యర్రయ్య, తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంపీవో లింగారెడ్డి, మండల పరిషత్ సూపరింటెండెంట్



సయ్యద్ ఇమామ్, ఉపసర్పంచ్ నసీమా, ప్రధానోపాధ్యాయుడు శోభన్‌బాబు, ఎస్ఐ ఎం. ఏడుకొండలు, పిఇటిలు వెంకటేశ్వర్లు, నాగేశ్వరావు, టిఆర్ఎస్ నాయకులు బడేటి చంద్రయ్య, బొల్లం శ్రీనివాస్, జలీల్, అనంతుల ఆంజనేయులు, వెంపటి మధుసూదన్, కాసాని పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో ఒకరు

*మునగాల, మే 15 ప్రభాతవార్త*



అగ్ని ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని నేలమర్రి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన శ్యామకూరి సూర్యం(55) వరి కొయ్యలకు నిప్పంటించే క్రమంలో తిరిగి ఆయన మంట పెట్టిన దిశగా గాలి వీచడంతో ఒక్కసారిగా మంటలు వ్యాపించి అగ్నికి ఆహుతై మృతి చెందారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.

## దైవచింతనతోనే మానసిక ప్రశాంతత

*మునగాల, మే 15 ప్రభాతవార్త*

గంగమ్మ తల్లి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో సోమవారం యాదవుల ఆరాధ్య దైవం గంగమ్మ తల్లి జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యా త్మిక చింతన కలిగి ఉండాలన్నారు. దైవచింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉన్నారన్నారు. ప్రజలంతా ఆరోగ్యంతో ఉండేలా చూడాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను



ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంపటి భీష్మారావు, గ్రామశాఖ అధ్యక్షుడు వీరబోయిన గురవయ్య యాదవ్, బొల్లం రాజశేఖర్, బెల్లంకొండ ఉపేందర్, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడలను ప్రారంభించిన ఎంపిపి

*మునగాల, మే 15 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మండల స్థాయి సీఎం కప్ క్రీడలను సోమవారం ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం, స్నేహభావం, ఐకమత్యం పెంపొందుతాయన్నారు. క్రీడాకారులు క్రీడల్లో రాణించి జిల్లా స్థాయికి ఎదగాలన్నారు. అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసీల్దార్ జవహర్ నాయక్, ప్రధానోపాధ్యాయులు డి. సీతారామరాజు, పిఇటిలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇరుముడి ఎత్తుకున్న రామబంటు హనుమాన్ మాలధారులు

*కోదాడ టౌన్, మే 15 ప్రభాతవార్త*



హనుమాన్ మాల ధరించిన స్వాములు 41 రోజుల దీక్ష కావడంతో సోమవారం బాలాజీనగర్‌లో గల అభయాంజనేయస్వామి దేవాలయంలో స్వాములు ఇరుముడి ఎత్తుకుని కొండగట్టు ఆంజనేయస్వామికి సమర్పించేందుకు బయలుదేరారు. స్వాములు 41 రోజులు ఎంతో భక్తిశ్రద్ధలతో, నిష్ఠతో, ఉపవాసాలతో కోరుకున్న కోరికలు నెరవేర్చే ఆంజనేయస్వామి మాల ధరించడం మాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. అదే విధంగా పదవ తరగతిలో ఉత్తీర్ణురాలైన చిన్నారి కంచుకొమ్ముల ప్రవంతి ఆంజనేయస్వామి వారికి పట్టు వస్త్రాలు, ఇరుముడి స్వాముల ద్వారా సమర్పించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి నరసింహ, నేలచర్ల అజయ్‌కుమార్, నాగరాజు, జానకి రామారావు, బాల్‌రెడ్డి, భాస్కర్, తారక శ్రీరామ్, గుంజ వీరన్న, కంచుకొమ్ముల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో గ్రంధాలయాల స్థాపనకు కృషి చేద్దాం

*మునగాల, మే 15 ప్రభాతవార్త*

అన్ని గ్రామాల్లో గ్రంధాలయాల స్థాపనకు అందరం సమిష్టిగా కృషి చేద్దామని డిఎస్పీ అమరగాని కృష్ణయ్య పేర్కొన్నారు. ఆదివారం హైద్రాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగిన ఆత్మీయ ప్రవాస సమితి సత్కార సభకు ఆయన స్వాగతోపన్యాసం చేసి మాట్లా డారు. ఉద్యోగ, ఉపాధి రీత్యా బయట నివాసముంటున్న కోదాడ వ్యాస్తవ్యు లందరూ ఒకేతాటిపైకి రావాలన్నారు. ప్రతి ఒక్కరు స్వగ్రామం, కోదాడ ప్రాంత సమగ్ర అభివృద్ధికి అందరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. అమరగాని ఫౌండేషన్‌తో పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడు తున్న డిఎస్పీ అమరగాని కృష్ణయ్యను ఆత్మీయ సమే ్మళనంలో ఘనంగా సనా ్మనించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉన్నతాధికారులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## తెల్లబెల్లిలో హనుమాన్ శోభాయాత్ర

*నడిగూడెం, మే 15 ప్రభాతవార్త*

మండలంలోని తెల్లబెల్లి గ్రామంలో హనుమత్ జయంతి సందర్భంగా హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు. గ్రామ వీధుల గుండా నినాదాలు చేస్తూ శోభాయాత్ర జరిగింది. ఈ సందర్భంగా ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బొలిశెట్టి కృష్ణయ్య, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల నల్లగొండ పార్లమెంట్ కన్వీనర్ వంగవీటి శ్రీనివాసరావు, రౌతు కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

*కనగల్, మే 15 ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన కురెంద ప్రదీప్(31) మద్యానికి బానిసై ఆదివారం రాత్రి ఇంట్లోకి ఉరి వేసుకుని మృతి చెందినట్లు ఎస్ఐ నగేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మృతుడు ప్రదీప్ భార్య కాపురానికి రాకపోవడంతో తల్లి వద్ద ఉంటున్నాడు. గత ఐదు సంవత్స రాలుగా మద్యానికి బానిస అయిన ప్రదీప్ గతంలో రెండుసార్లు ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడన్నారు. ఈ క్రమంలో మరోమారు ఆదివారం రాత్రి మద్యం సేవించి ఇంటికి వచ్చి అందరూ పడుకున్న తరువాత ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆయన తెలిపారు. మృతుని తల్లి జ్యోతి ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# రాజ్యాంగాన్ని అందించకుంటే ఉద్యమం ఉధృతం చేస్తాం

- ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు అగ్గిమల్ల గణేష్ మహరాజ్
- బస్టాండ్ వద్ద రాస్తారోకో, కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా
- జేసీ వినతి పత్రం అందజేత

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

దేశంలోని ప్రతి పౌరులకు భారత రాజ్యాంగాన్ని అందించాలని లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు అగ్గిమల్ల గణేష్ మహారాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ గెస్ట్ హౌజ్ నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ ఎదుట జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. దీంతో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ దేశంలో మెజార్టీ ప్రజలైన బీసీ, ఎస్సీ, ఎస్టీలు రాజ్యాంగంపై అవగాహన లేకుండా ఉన్నారని, దీనికి కారణం రాష్ట్ర కేంద్ర, ప్రభుత్వాలేనని, దీనికి పూర్తి బాధ్యత వహిస్తూ ప్రతి పౌరుడికి భారత రాజ్యాంగా గ్రంథాన్ని అందించాలని డిమాండ్ చేశారు. ఈనెల 2వ తేదీన జిల్లా కలెక్టర్లకు మండల తహసీల్దార్లకు వినతి పత్రాలు అందజేసిన ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదని, అందుకే దశల వారీ ఆందోళనకు డీఎస్పీ పూనుకుందన్నారు. ఈకార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు అన్నేల లక్ష్మణ్, జిల్లా నాయకులు వెంకటేష్, శ్రీనివాస్, గంగన్న, శేఖర్, పవన్, నరేష్, రాజేశ్వర్, రాజీవ్, నవీన్, అరవింద్, శ్యామల, శ్రీవాణి పాల్గొన్నారు.





# క్రీడలతో యువతకు బంగారు భవిష్యత్తు

- ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి

**ముధోల్, ప్రభాతవార్త :**

క్రీడలతో యువతకు బంగారు భవిష్యత్తు లభిస్తుందని ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి అన్నారు. ముధోల్ మండల కేంద్రంలోని జడ్పి ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటుచేసిన మండలస్థాయి సీఎం కప్ ఆటల పోటీలను ఎంపిపి ఆయేషా అఫ్రోజ్‌ఖాన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులనఉ పరిచయం చేసుకుని కొద్దిసేపు క్రీడాకారులతో వాలీబాల్ ఆడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుందని, ప్రతీ ఒక్కరూ క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలని అన్నారు. మానసిక, శారీరక దారుఢ్యానికి, ఉల్లాసానికి క్రీడలు ప్రధానభూమిక పోషిస్తాయని అన్నారు. చదువుతో పాటు క్రీడలు అవసరమని అన్నారు. క్రీడానైపుణ్యం పెంపొందించేందుకు శిక్షణా శిభిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. గ్రామీణ యువతలో దాగివున్న నైపుణ్యాలను వెలికి తీయడానికి మండలస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ రాజేంధర్, క్రీడాకారుల కోసం తనవంతు సహాయంగా తయారుచేసిన టీషర్టులను ఎమ్మెల్యే చేతుల మీదుగా క్రీడా కారులకు అంద జేశారు. జిల్లాస్థాయి క్రీడా కారులకు అంద జేస్తానని ఎమ్మెల్యే వెల్లడించారు. క్రీడలకు తనవంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుంద న్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజేంధర్, పీఎసిఎస్ చైర్మెన్ వెంకటేష్ గౌడ్, మాజీ పీఎసిఎస్ చైర్మెన్ సురేం ధర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు రాంరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్‌ఖాలిద్, ఎంఈవో మైసాజి, ఎంపిడివో సురేష్‌బాబు, ఎస్సై సాయికిరణ్, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రేషన్‌షాపుల ద్వారా 12 రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా చౌకధరల దుకాణాల్లో 12 రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలని ముధోల్ శాసన సభ్యులు జి.విఠల్‌రెడ్డికి ఆయన నివాసంలో పీవోడబ్ల్యు, పిడిఎస్‌యు, పివైఎల్ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం పివోడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.లక్ష్మి మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రంలో పేద, మధ్య తరగతి, బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రజలందరికీ ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా అందిస్తున్నటువంటి నిత్యావసర సరుకులలో కేవలం ఒక బియ్యం మాత్రమే కాకుండా 12 రకాల వస్తువులు అందించాలని పేర్కొన్నారు. అలాగే నిత్యావసర సరు కులు అయినటువంటి వంటనూనె, కందిపప్పు, పల్లీలు, ఉప్పు, కారం, పసుపు, చింతపండు, టీపోడి, గోధుమలు, తదితర వాటిని కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే సబ్సీడీతో కూడిన వంటకాలు కూడా అందించాలని దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతీ కుటుంబానికి తెలి రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు వాగ్మారే మహేంధర్, పీవోడబ్ల్యు నాయకురాలు రాణి, పివైఎల్ నాయకులు లక్కడి శివకుమార్, రమేష్, సప్తగిరి తదితరులు పాల్గొన్నారు.

- ఎమ్మెల్యే విఠల్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న పీవోడబ్ల్యు జిల్లా కార్యదర్శి కె.లక్ష్మి తదితరులు



# యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకే సీఎం కప్ క్రీడా పోటీలు

... జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త**

**మొదటిపేజీ తరువాయి :** యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించి మానసికంగా, శారీరంగా వారిని ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలలో భాగంగా జిల్లాలో, మండల స్థాయిలో పోటీలను జిల్లా అదనపు కలెక్టర్ చాహత్‌బాజ్‌పాయి, జిల్లా పరిషత్ చైర్మన్ కోవలక్ష్మి, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలిసి సాంఘీక సంక్షేమ పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించి మానసికంగా, శారీరకంగా వారిని ఆరోగ్య వంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చేపట్టిన క్రీడా పోటీల కార్యక్రమంలో భాగంగా జిల్లాలో చేపట్టిన క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషిచేయాలని తెలిపారు. ఈ నెల 22 నుండి 24వ తేదీ వరకు జిల్లా స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని, 29 నుండి 31వ తేదీ వరకు రాష్ట్రస్థాయిలో పోటీలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అరిగెల నాగేశ్వర్‌రావు, జిల్లా క్రీడా యువజన శాఖ అధికారి మణెమ్మ, ఎంపీపీ సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**జైనథ్, ప్రభాతవార్త:**



ఉత్తమ క్రీడా ప్రతిభ ద్వారా యువత మంచి భవిష్యత్‌తో పాటు పేరు ప్రఖ్యాతలు పొందడంలో క్రీడలు ఎంతగానో దోహదపడుతాయని ఇలాంటి అవకాశాలను యువత సద్వినియోగం చేసుకొని క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే జోగురామన్న సూచించారు. మండలంలో సీఎం కప్ క్రీడా పోటీలను ఎమ్మెల్యే జోగురామన్న చేతుల మీదుగా లాంఛంగా ప్రారంభించారు. మొదట ఇరు జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, డీసీసీబీ డైరెక్టర్ బాలూరి గోవర్ధన్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ బాలూరి గోవర్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ అరుంధతివెంకట్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, వైస్ మార్కెట్ చైర్మన్ వేణు యాదవ్, ప్రశాంత్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ దుమాల దేవన్న, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రజలు పాడి పంటలతో సుఖశాంతులతో ఉండాలి

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న

**జైనథ్, ప్రభాతవార్త:**



ఆదిలాబాద్ నియోజకవర్గంలోని ప్రజలు పాడిపంటలతో సుఖశాంతులతో సల్లంగా ఉండాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. ఎమ్మెల్యే జోగురామన్న స్వగ్రామమైన జైనథ్ మండలంలోని దీపాయిగూడ గ్రామంలో నూతనంగా నిర్మించిన మైసమ్మ ఆలయంలో డప్పుల బాజాల మధ్య మైసమ్మ తల్లి దేవత విగ్రహాన్నిన వేద పండితుల మధ్య ప్రతిష్టింపజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలు సుఖశాంతులతో ఉండాలని వేడుకున్నారు. ఈసందర్భంగా గ్రామంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బొల్లి గంగన్న, ఉప సర్పంచ్ లోక కృష్ణారెడ్డి, ఎంపీటీసీ లోక కరుణాకర్, ఈజీఎస్ రాష్ట్ర ప్రతినిధి అల్లకొండ అశోక్ పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

... అడిషనల్ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి

**జైనూర్ , ప్రభాతవార్త :**



క్రీడలతో క్రీడాకారులకు మానసిక ఉల్లాసం క్రీడా పోటీ పోటీ తత్వం నెల కుంటుందని కుమ్రం భీం జిల్లా అడిషనల్ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ క్రీడా మైదానంలో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు. క్రీడలను తిలకించి అనంరతం మాట్లాడుతూ క్రీడాకారులు పోటీ తత్వాన్ని ప్రదర్శించి క్రీడల్లో రాణించాలని మండల జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తిరుమల విశ్వనాథ్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఇంతియాజ్‌లాల ఎంపీడీఓ ప్రభుదయ, మండల విద్యాశాఖ అధికారి కుడిమేత సుధాకర్, జైనూర్ సర్పంచ్ మెస్రం పార్వతి లక్ష్మణ్, జైనూర్ ఈఓ శ్రీనివాస్ రెడ్డి టీఆర్ఎస్ యువ నాయకుడు మెస్రం అంబాజీరావు, నాయకులు , అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.